అడ్వాన్సుచేసి కోస్టల్ బోర్డునుంచి రియింబర్స్‌చేసుకొనేలావకాశం తీసుకోవాలని ఆ నాలుగు సబ్ సెంటర్స్ స్టాఫ్‌ను పెట్టి నిర్వహించాలని కోరుతున్నాను. పొట్టి మార్కెటింగ్ సబ్ సెంటర్ కోటలో పెట్టడానికి రాజారామ్‌గారు అన్‌స్టార్డ్ క్వశ్చన్‌లో ఎస్యూరెన్స్ యివ్వడం జరిగింది. అది కూడ ఈ సంవత్సరం వెంటనే ప్రారంభించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పశుగణాభివృద్ధి శాఖవారు ప్యూర్ మురాకి కాస్ సప్లయి చేయలేనటువంటి పరిస్థితికి వస్తున్నారు. బొంబాయిలోవున్న ఆర్.ఏ. మిల్క్ కాలనీ నుంచి కూడ ప్యూర్ మురాకి కాస్ మనం కోరినా కూడ వారు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. ఆ ప్రాంత అవసరాలకే అవి సరిపోతున్నాయి కాబట్టి మన రాష్ట్రానికి పంపలేము అని ఖచ్చితంగా చెప్పే పరిస్థితి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఎవరైనా పశువులను పెంచుకోవాలని కోరుతూవుంటే ప్యూర్ ముజా కాస్ సప్లయి చేసే ఏర్పాటు పశుగణాభివృద్ధి శాఖ సప్లయి చేయాలని కోరుతున్నాను. ఫిషరీస్ నర్సరీ ఒకటి కోటలో ప్రారంభించడానికి మునుస్వామిగారు వాగ్దానం చేసి ఉన్నారని నేను అనుకుంటాను. అది కూడ త్వరలో ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. పులికాట్ దగ్గర తమిళనాడు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌లో రొయ్యలు పెంపకానికి ఏర్పాట్లు జరిగాయి. 5 సంవత్సరాల క్రిందట ఈ శాసనసభలోనే జవాబు యివ్వడం జరిగింది. ఆ జాయింట్ వెంచర్‌లో ప్రాజెక్టు యిప్పుడు ఏమి అయిందో తెలియడం లేదు. పులికాట్‌లో లేక్‌లో కావలసినంత ప్రాన్స్ వున్నాయి. ఫారెన్ ఎక్స్‌చేంజ్ వస్తుంది. పెద్ద సైజ్ ప్రాన్ వున్నది. స్థానిక అవసరాలు తీరడమే కాకుండా విదేశాలకు ఎగుమతి చేసి కోట్ల రూపాయలు సంపాదించుకోడానికి, పిషర్‌మెన్ యొక్క ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే దానికి అవకాశం వున్నది కాకినాడలో మాదిరి పులికాట్ లేకలో సమీపంలో బ్లాకిష్ వాటర్‌లో ప్రాన్ పెంచే ఏర్పాటు చేసి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. పిషరీస్ విలేజెస్‌లో రోడ్స్ లేవు. ఎలక్ట్రిసిటి లేదు. ముఖ్యంగా మెరైన్ పిషర్‌మెన్ ఉండే కోస్టల్ ఫిషర్‌మెన్ విలేజెస్‌లో దానిని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలవి యున్నది. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రతి ఫిషర్‌మెన్ విలేజ్‌కు రెమ్యూనరేషన్ రాకపోయినా ఎలక్ట్రిసిటి యిచ్చి సదుపాయం చేయడమే కాకుండా వారికి రోడ్ సదుపాయాలు కలిగించినట్లయితే, వారికి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించిన వాళ్ళం అవుతాము. కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీస్ కూడ కోస్టల్ ఫిషర్‌మెన్ ఉండే విలేజెస్‌లో పెట్టడం అవసరం. రోడ్స్ లేనందువల్ల బస్సులు లారీలు పోనందువల్ల పట్టిన రొయ్యలు చేపలు వృధాగా ఎండు చేప క్రింద కన్‌వర్ట్ చేసే పరిస్థితి వస్తున్నది. పచ్చి చేపగా దగ్గర ఉండే సిటీస్‌కు కాన్స్‌కు పంపించే అవకాశం లేకుండా పోతున్నది. అటువంటి అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నాను. రిజర్వ్ ఫారెస్ట్ అని చెపుతూ ఎవరినీ లోపలికి రానీయనటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది. 1964 నుంచి చెట్లు చేమ లేని రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో సాగు చేసుకుంటున్నారు. వారికి పట్టాలు యిచ్చే ఏర్పాటు చేసినారు గాని 1970 నుంచి 1969 నుంచి, 1972 నుంచి చెట్లు చేమ లేని రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా సాగు చేసుకుంటున్న వారిని ఈనాడు గెంటి వేయడం జరిగింది. ఒకవాడు రిజర్వ్

ఫారెస్ట్‌గా నిర్ణయించకుండా రెవెన్యూ ఖాతాలో ఉన్నభూమిని రిజర్వ్‌ఫారెస్ట్‌లో కలపడలచుకున్నామని సాగు చేసే వారిని గెంటి వేసే పరిస్థితి వస్తున్నది. దానిని నివారించడానికి మన ఫారెస్ట్ మంత్రిగారు ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను. నెల్లూరు జిల్లాలో గుమళ్ళ దిబ్బ అనే చోట తమ్మిన పట్టణం పంచాయితీలో ఫారెస్ట్ ఏరియా అని ఫారెస్ట్ డిపార్టుమెంట్ లెక్కలో ఉన్నదేమో నాకు తెలియదు గాని కలెక్టరుగారు యిది ఫారెస్ట్ ఏరియాకు సంబంధించినది కాదు, యిది రెవెన్యూకు సంబంధించిన భూమి అని నిర్ణయించినందువల్ల ఫిషర్‌మెన్ అక్కడ కాజురైనా ప్లాంటేషన్ రెయిజ్ చేశారు. చాని తరువాత ఫారెస్ట్ డిపార్టుమెంట్ వారు యిప్పటికి కూడ పర్మిషన్ యివ్వకుండా రెవెన్యూ శాఖతో తగాదా పెట్టుకొన్నారు. భూమి కొలిపించాల్సింది. కలెక్టరు, ఎవరి భూమియో నిర్ణయించాల్సింది కలెక్టరు. డిపార్టుమెంట్ ఆఫీసర్స్‌కు ఉన్నటువంటి వ్యక్తిగతమైన స్పర్ధలతోనో, లేకపోతే ఒకరి మీద ఒకరు ఎన్‌క్రోచ్ చేశారనే ద్వేషంతోనో ఫారెస్ట్ డిపార్టుమెంట్ యిప్పటికి కూడ పర్మిషన్ యివ్వడానికి నిరాకరిస్తున్నారు. శాసనసభ్యులు రిప్రజంట్ చేయడానికి సరైన మర్యాద దక్కడం లేదు. ఆ కలెక్టరు మీద ఉండే కోపంతో పోయిన ప్రజా ప్రతినిధుల మీద కూడ రెచ్చిపోయి మాట్లాడే పరిస్థితికి ఈ ఫారెస్ట్ అఫిషియల్స్ వచ్చారంటే యిది నిజంగా ఘోరమైన విషయం. ఉపేక్షించరాని విషయం అని మనవి చేస్తున్నాను. కలెక్టరు నిర్ణయించిన ప్రకారం యిప్పటికైనా ఫారెస్ట్ అఫిషియల్స్ పర్మిట్ యివ్వగలిగితే పేదవారికి నిజంగా సహాయం చేసిన వ్యక్తులం అవుతాము. ఒక డిపార్టుమెంట్‌కు యింకో డిపార్టుమెంట్‌కు తగాదా పెట్టుకొని మధ్యలో పేదలకు అన్యాయం చేయవద్దని మనవి చేస్తున్నాను. సహకార సంస్థలకు సంబంధించి కొన్నింటికి ఒకటిన్నర మాసాలు కొన్నింటికి ఆరు నెలలు గైం ఇచ్చారు. దయచేసి అన్నింటికి ఆరు నెలలు ఇవ్వండి. లేకపోతే నిష్పక్షపాతంగా ఒకటిన్నర నెలలు కాగానే అన్ని సొసైటీలకు ఎన్నికలు పెట్టగలిగితే బాగుంటుంది. ఎవరో అనామకులుగా ఉండేవారు ఒక్క ఓటుకూడా సంపాదించుకోలేనివారు ఇక్కడకు వచ్చి నామినేషన్లకు ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి వారికి అవకాశం ఇవ్వకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించండి. శాసనసభ ఎన్నికలకు ముందుగానే వీటికి ఎన్నికలు పెట్టినప్పటికి భరవాలేదు. జంకవలసిన పనిలేదు. ఆగస్టు 15 నుంచి నెలాఖరు లోపల ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికలు జరిపి నిజమైన ప్రజాప్రతినిధులకు, ఎన్నికలలో గెలిచిన వారికి, ఈ సంఘాలను అప్పగించండి. అనామకులకు ప్రజలతో సంబంధం లేనివారికి పగ్గాలు లేకుండా కేవలం ఈ మధ్య కాలంలో పదవిలోనికి వచ్చి హైదరాబాదు వచ్చి వత్తిడిచేసే వారికి అవకాశం ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నాను. ఫిషర్‌మెన్‌కు బోట్లు ప్రసాదించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది వాళ్ళకై ఒక కార్పొరేషను పెట్టారు. కార్పొరేషను పెట్టిన తరువాత 80 శాతం షైనాన్షియల్ ఆర్గనైజేషన్సునుంచి బాంకులనుండి 20 శాతం కార్పొరేషను ఇచ్చి ఎవరు కోరితే వారికి, ఎట్టి అడ్డం చెప్పకుండా, బోట్లు సప్లయి చేయగలిగితే ఆర్థికంగా వారిని మెరుగుపరచడానికి ప్రయత్నం

11.20 a. m.

చేసినవారం అవుతాము. ఫిషర్మెన్ ఎంతదూరానికైనా వెళ్ళి రకరకాలుగా ఉపయోగించే విషయం ఇది. ఫారిన్ ఎక్స్చేంజి తెచ్చుకోగలిగిన విషయం. చేపలు పట్టడానికి రొయ్యలు పట్టడానికి ఫిషర్మెన్ సముద్రంలోనికి పోవడానికి బోట్లు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మరొక విషయం—ఇదివరకు అనేక దఫాలుగా మనవిచేయడం జరిగింది. షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు షెడ్యూల్డ్ కులాలకు ఎటువంటి సౌకర్యాలు, ఉద్యోగాల విషయంలో కాని విద్యా సంస్థలలో ఎడ్మిషన్ల విషయంలోకాని, ఇండ్ల స్థలాల విషయంలో కాని, బంజరు భూముల పంపకం విషయంలో కాని, కల్పిస్తున్నామో అటువంటి సౌకర్యాలనే ఫిషర్మెన్‌కు కూడా కల్పించిన నాడే వారిని ముందుకు తీసుకువచ్చిన వారం అవుతాము. నిరక్షరాస్యత వారిలో ఎక్కువగా ఉంది. ఒక్కరుకూడా చదువుకోవడం లేదు పాఠశాలలు పెట్టినప్పటికి చదువుకోడానికి నిరాకరించి సముద్రంలోనికి పోతున్నారు కాని చదువుకోవాలనే ఉద్దేశం వారిలో కనపడడంలేదు. చదువుకునే విధంగా వారిని తయారు చేయవలసి ఉంది. అందుకు వీలైన క్రొత్త పద్ధతి ఏదైనా తీసుకుని వారికి సదుపాయాలు కల్పించవలసి ఉంది. యానిమల్ హజ్బెండ్రీకి సంబంధించి ఇంటెన్సివ్ కాటిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం విషయంలో నెల్లూరు జిల్లాకు నిస్తరింపచేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. కిషన్‌రావు (చేవెల్ల) —అధ్యక్షా, మన రాష్ట్రంలో వ్యవసాయం చాలా అభివృద్ధి చెందినది. మన వ్యవసాయ శాస్త్రవేత్తలు హైబ్రీడింగ్ వెరైటీలను తెచ్చి పంటను పుష్కలంగా చేయడంవల్ల మనకు ఉండే గోదాములు చాలక క్రొత్త గోదాములు నిర్మాణం చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఐతే పళువుల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఒక జతకు రెండు వేల రూపాయలు తక్కువైతే దొరకవు. అటువంటి పరిస్థితులలో ట్రాక్టర్లు రైతులకు లభ్యం కావాలి. ట్రాక్టర్లు చవక చేయడానికి వాటిపై సేల్స్ టాక్సు తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఎక్సైజ్ కూడా తగ్గించవలసిందిగా కోరి ఆ విధంగా జరిగినప్పుడే సామాన్య రైతుకు కిరాయికి అందుబాటులో ఉండేట్లు అవకాశంకలిగించవలసి ఉంది. ఇన్‌పుట్స్ ధర పెరిగినప్పుడు రైతు పండించే పంటకు కూడా రిమ్యునరేటివ్ ప్రైస్ లభ్యమయేట్లు ప్రయత్నించవలసి ఉంది. సాయిల్ కన్సర్వేషను అనేది చాలా ముఖ్యమైనది. ఇందుకు కొన్ని జీనీ ఎడాప్టు చేసారు. ఇందులో వచ్చే మార్పులను రైతులకు తెలిసేట్లు వారు దానిని అలవరుచుకునే పద్ధతిని ఒక మీటింగు పిలిచి నిర్ణయించవలసి ఉంది. ఇప్పుడు అనుసరించే పద్ధతులను పునరాలోచించవలసి ఉంది. రూరల్ ఇన్‌డెటెడ్ చట్టం వచ్చిన తరువాత గ్రామీణ పరపతి సౌకర్యం హెచ్చుగా కలిగించవలసిన అవసరం ఉంది. రైతులకు సహకార సంఘాల ద్వారా ఎక్కువ రుణాలు దొరికేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందుకొరకు ప్రభుత్వం చేపట్టిన వయబుల్ సహకార సంఘాల ప్రోగ్రాం నరైనది. సెక్రటరీలను ఏర్పాటు చేసి వాటిని ఏర్పాటు చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతున్నాను. కలెక్షను చాలా చురుగ్గా చేయడంవల్ల మల్టిపర్పస్ సంఘాలలో పెత్తనందారుల బెనిఫిట్‌కు పేద రైతులు సంతకాలు చేసినవి ఈరోజున బైటకు వస్తున్నాయి. సహకార సంఘాలలో పట్టుదలతో కలెక్షన్లు చేసినట్లయితే ఖాటకపు డిస్ట్రిబ్యూషను చేసినవి బైటకు వస్తున్నాయి.

బలహీన వర్గాల వారికి సహకార సంఘాల ద్వారా కొంత లాభం అవుతోంది. ప్రతి కో ఆపరేటివ్ బాంకు ప్రతి బ్లాకులోను బ్రాంచిని ఏర్పాటు చేయవలసి ఉంది. ఎడ్మినిస్ట్రేషనును డీసెంట్రలైజ్ చేసి బ్లాకు లెవెలులో పుల్ ఫ్లెడ్జిడ్ బ్రాంచీలను తెరిచి తాలూకా స్థాయిలో రైతులకు రుణాలు వంపిణీ జరిగేట్లు చూడవలసి ఉంది. షార్టు టరం, లాంగ్ టరం లోన్స్ రెంటిని మిక్స్ చేయవలసిన అవసరం ఉంది. తాలూకా లెవెలులో ఉండే ఎల్.ఏమ్.బి సి.సి బ్యాంకు బ్రాంచి రెండూ కూడా తాలూకాలో ఉండే గ్రామాలను సగం సగం పంచుకుని ఆయా గ్రామాలలో షార్టు టరం, లాంగ్ టరం లోను రెంటిని ఇచ్చే అవకాశం కలుగచేయాలి. సగం గ్రామాలకే చూపేటప్పుడు వీరియా తగ్గడంవల్ల ఎడ్మినిస్ట్రేటివ్ ఖర్చులు తగ్గుతాయి. గత సమావేశంలో కూడా ఇదే విషయం నేను చెప్పాను ప్రభుత్వం పరిశీలించి ఇద్దరు ఎక్స్‌పెన్షన్ ఆఫీసర్లు ఉన్న సందర్భంలో ఏ విధంగా విభాగం చేస్తారో అదే విధంగా ఎల్ ఎమ్‌బి కి సి. సి. బాంకు బ్రాంచికి అదే విధంగా విభాగం చేసినట్లయితే ఇంసెన్సివ్ కలెక్షన్స్ చేసే వీలుంటుంది. బ్లాకు లెవెలులో సూపర్ బజార్లు తెరిచారు. అక్కడ సిఎమ్ఎస్ కూడా ఉంటున్నది. వీటివల్ల బ్లాకు లెవెలులో డ్యూయల్ ఎడ్మినిస్ట్రేషను. ఓవర్ లాపింగ్ వస్తున్నది. ఈ రెంటిని మెర్జ్ చేసి ఒకే సంస్థగా చేస్తే ఎకనమిక్‌గా నడుస్తుంది. మార్కెటింగ్ సొసైటీలు ఇప్పుడు మార్కెటింగ్ పెద్దగా చేయడం లేదు. కన్‌స్యూమర్ బిజినెస్ ఎక్కువగా చేస్తున్నాయి. చెక్కెర కోటా సిఎమ్ఎస్ ద్వారా ఇవ్వవలసి ఉంటుంది. సూపర్ బజార్లను సిఎమ్ఎస్ లను మెర్జ్ చేస్తే బాగుంటుంది. ఇవి బాగా పని చేయాలంటే సేల్సుటాక్సులో 50 శాతం రాయితీ ఇవ్వవలసి ఉంటుంది. వారు దొంగ లెక్కలు వ్రాయడానికి కాని రెండు ఎక్కౌంట్సు మేయడానికి కాని కుదరదు, సక్రమంగా ఎక్కౌంట్సు వ్రాయవలసి ఉంటుంది. అందువల్ల వారికి సేల్సు టాక్సు 8 శాతం బదులు 8 శాతం చేస్తే అవి సక్రమంగా నడవడానికి వీలు కల్పించినట్లు అవుతుంది. ప్రస్తుతం ఉన్న పద్ధతి ప్రకారం మూడు మాసాలకు ఒకసారి ఆడిటు చేయవలసి ఉంటుంది. స్టాఫ్ కొరతవల్ల, ఇతర కారణాలవల్ల ఆడిటు సక్రమంగా జరగడం లేదు. దీనికి సొసైటీ రూల్సులో సవరణ చేస్తే మంచిది. ఆడిటుకు సంబంధించి సొసైటీ పైన కూడా కొంత బాధ్యత ఉంచి మూడు నెలల లోపల తప్పనిసరిగా ఆడిటు చేయించుకోవాలని ఎగ్జిక్యూటివ్ పై బాధ్యత పెడుతూ రూల్స్ సవరించాలని కోరుతున్నాను. ఈ రోజున స్మాల్ ఫార్మర్స్ డెవలప్‌మెంటు ఏజెన్సీస్, మార్జినల్ ఫార్మర్స్ కార్పొరేషను, మెడ్యూల్డ్‌కాస్ట్స్ కార్పొరేషను, మెడ్యూల్డ్ కులాల కార్పొరేషను ఈ నాలుగు జిల్లా లెవెలులో నడుస్తున్నాయి. వీటిమంచి లోన్సు శాంక్షన్ చేయించుకోడంలో చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఈ నాలుగు సంస్థల ఫండ్సు బ్లాకు లెవెలులో ఒకే ఏజెన్సీకి అప్పగించి బ్లాక్ లెవలులో డిస్ట్రిబ్యూట్ అయ్యేట్లు ఏడ్మినిస్ట్రేషను డీసెంట్రలైజ్ చేయవలసిన అవసరం ఉంది. బలహీన వర్గాలకు ఉద్దేశించిన ఏ సహాయం అందాలన్నా జిల్లా కేంద్రానికి వచ్చి ఎంతో పైరవీలు, ఖర్చు పెట్టవలసి వస్తున్నది. ఒకే ఏజెన్సీని బ్లాకు లెవెలులో క్రియేట్ చేసి ఆ ఏజెన్సీ ద్వారా నాలుగు సంస్థల నిధులు క్రమంగా అందేట్లు అధికారాన్ని వికేంద్రీకరణ చేసి సహాయం కలిగించాలని

సూచిస్తున్నాను. నిమ్మ గింజలు, వేప గింజలు కళ్ళాల్లో పని లేనప్పుడు వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందు కలెక్ట్ చేస్తూంటారు. వాటిపై అటవీ శాఖ వారు టాక్స్ కలెక్ట్ చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో కలెక్టు చేసిన సందర్భంలో టాక్స్ కలెక్టు చేయడం తప్పులేదు కాని పట్టాదారుల భూములలో వేప గింజలు కలెక్టు చేసినప్పటికి టాక్స్ కలెక్ట్ చేయడం అన్యాయం. దీనిని ఆపుచేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

11-30 a. m.

(శ్రీ బి. రామశర్మ :— అధ్యక్షా, ఈ రోజు మనం వ్యవసాయ డిమాండ్లు, సహకార డిమాండు అటవీ వగైరా డిమేండ్స్‌ని గురించి చర్చిస్తున్నాము. మన రాష్ట్రం వ్యవసాయక మైనటువంటి రాష్ట్రం అయినటువంటి విషయం యదార్థమైనది. సుమారు 70 శాతము జనాభా వ్యవసాయంపైన ఆధారపడి జీవించేవారు ఉన్నారు. అందువల్ల వ్యవసాయం అభివృద్ధికాకుండా మన రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి అయ్యే అవకాశం లేదు అనేది కూడా నిజమే. ఈ వ్యవసాయం అభివృద్ధికొరకు ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలు అందుకు అనుగుణంగా అవసరమైన రూపములో లేవు. వ్యవసాయ అభివృద్ధి అధికారులు రైతాంగానికి సమాచారం అందించడానికి వారు అందుబాటులో లేరు. సమితికి ఒకరిద్దరిని పెట్టారు. వాళ్లు గ్రామాలకు సమీపానికి వెళ్ళడంగాని ఏ గ్రామాలలో ఎలాంటి వ్యవసాయాన్ని ఎలా చేయాలి అనేది చెప్పడంగాని వాళ్లకు అవసరమైన సలహాలు ఇవ్వడంగాని జరగడంలేదు. అందువల్ల ఫిర్కాకు ఒక అగ్రికల్చర్ అసిస్టెంటును పెట్టి వారికి 10, 15 గ్రామాలకు మించకుండా ఉంచి ఏ సమయంలో ఏ పంట వేస్తే ఎలా ఉంటుంది. ఏరకముగా పంటలమీద వచ్చే రోగాలను నివారించవచ్చు అనేటటువంటి తగినటువంటి సలహాలు ఇవ్వడానికి అందుబాటులో ఉంచే తప్ప ఈ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం జరగదు. వ్యవసాయ పట్టభద్రులు ఈ నాడు మన రాష్ట్రంలో 900 మంది నిరుద్యోగులుగా ఉన్నారు. వాళ్ళను ఉపయోగించుకునే శక్తి మన ప్రభుత్వానికి లేకపోతే మన వ్యవసాయం ఏమి అభివృద్ధి అవుతుంది. వ్యవసాయం అభివృద్ధికావాలి అంటే ఈ 900 మంది నిరుద్యోగులను గ్రామాల్లో పెట్టి వాళ్లు రైతాంగానికి అందుబాటులో ఉండేటట్లు చేస్తే వ్యవసాయం అభివృద్ధి కావడానికి వీలుంటుంది. అట్లాగే ప్రభుత్వం ఈ నాడు పేదవాళ్ళకు బంజరు భూముల పంపకం, మిగులు భూముల పంపకం చేస్తూ ఉన్నది. కాని అది 2 ఎకరాలు 5 ఎకరాలు ఇస్తే వారికి సరిపోయే అవకాశాలు లేక, ఎద్దులు లేక నీటి వసతులు లేక సరి అయిన పంట పండించుకోలేని దుస్థితి ఉన్న సందర్భంలో వాళ్లకు జాయింటు ఫార్మింగు సొసైటీలను ఏర్పాటు చేసి సుమారు 100, 200 ఎకరాలు చొప్పున ఒక ఫార్మింగు సొసైటీని ఏర్పాటు చేసి నిరుద్యోగులుగా ఉండే పట్టభద్రులను ఎడ్మినిస్ట్రేటర్సులాగ పెట్టి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తే వ్యవసాయం అభివృద్ధికావడానికి ఉపయోగపడుతుంది. ఆ రకంగా ముందుకు వెళ్లడానికి ఉపయోగపడుతుంది. వ్యవసాయానికి అవసరమైనటువంటివి విత్తనాలు వేసే సమయానికి అందుబాటులో ఉండవు, విత్తనాలు మనం గోడౌన్స్‌కి పంపిస్తున్నాము. కాని విత్తనాలు వేసుకోవాల్సి అనుకుంటే అవి సమయానికి దొరకవు. మేలు రకం విత్తనాలు దొరకని ఘట్టాలు కూడా ఉన్నాయి.

అందువల్ల వాటిని అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వం ఐ. యమ్. ఎన్. లోన్సు ఇస్తూఉన్నారు. అవి విత్తనాలు వేసుకున్న తర్వాత ఇస్తున్నారు. అవి ఇచ్చేటప్పుడు విత్తనాలు కూడా తీసుకోవాలి ; ఎరువులు తీసాకోవాలి అంటారు. విత్తనాలు వేసేసుకున్నాక విత్తనాలు తీసుకువెళ్లి రైతు ఏమి చేసుకోవాలి. వాటిని తీసుకు పోయి 10 రూపాయలు తక్కువకు షావుకారికి అమ్ముకోవాలి. ఆట్లాగే అతనికి ఖాస్వరం ఎరువు కావలసి ఉంటే యూరియా ఇస్తారు. అది కూడా అతను అమ్ముకోవలసిందే తప్ప ఉపయోగపడదు. ఇట్లాంటివి జరుగుతూ ఉన్నాయి. రైతులకు అవసరమైన సమయాలలో ఐ. ఎమ్. ఎస్. లోనులు అందించినట్లయితే రైతు వీటిని ఉపయోగించుకోడానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయానికి అవసరమైన ప్రధానంగా రసాయనిక ఎరువులు క్రిమిసంహారక ఎరువులు విపరీతంగా ధరలు పెరిగాయి. ఈనాడు 50 రూపాయలు ఉన్న యూరియా బస్తా 85 రూపాయలకు పోయింది. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతు ఇబ్బందులకు గురి అవుతున్నాడు. కాబట్టి 1972 లో రసాయనికి ఎరువులకు. క్రిమిసంహారక మందులకు ఏధర ఉందో ఆ ధరకు వాటిని తగ్గించనైనా తగ్గించాలి. లేకపోతే మనం పంట పండించి కొన్ని వందలు, కొన్నిలక్షల టన్నులు కేంద్రానికి ఇస్తున్నాము కనుక మనం దానిపైన వచ్చేటటువంటి సబ్సిడీని రైతాంగానికి ఇవ్వాలి. మన వ్యవసాయం తుఫానులకు కరువులకు రైతాంగం ఖాధలకు గురి అవుతూ ఉన్నారు. అట్లా వారు నష్టబడకుండా ఉండడానికి పంటల భీమా పథకం ప్రవేశ పెట్టాలి. ఆట్లాగే నల్గొండ జిల్లాలో రబీ సందర్భంలో సంకరజాతి సజ్జ వేరుశెనగ వేసే కార్య క్రమాన్ని చేపట్టాలి.

సహకార రంగంలో ఈ మధ్యకాలంలో నామినేటెడ్ సంఖ్య పెరిగింది. ఎన్నికలు లేకుండా పోయాయి. ఆ నామినేటెడ్ బాడీస్ తమ ఇష్టమువచ్చినట్లు సహకార నిధుల దుర్వినియోగం చేసే పద్ధతి కలుగుతూ ఉంది. ఈ మధ్యనే మన శాసన సభలలో వచ్చిన చర్చల సందర్భంలో చూస్తే సూపర్ బజార్లలో జరిగిన మిస్ అప్రోప్రియేషనులు గాని ఆట్లాగే మార్కెటింగ్ సొసైటీలలో జరిగిన మిస్ అప్రోప్రియేషను గాని తగ్గించాలి అంటే ఎన్నికలలో వచ్చిన బాడీలు పెట్టి వాటి పైన చెకప్ చేయాలి. క్రమంగా చెకప్ చేయడం ద్వారా నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి. అట్లాగే రిక్షా పుల్లర్స్, ఆటో రిక్షాల సొసైటీలు పెడుతూ ఉన్నాము. మంచిదే. కాని వాటిల్లో కొన్ని బోగస్ సొసైటీస్ పేర్వడి డబ్బును దుర్వినియోగం చేసే అవకాశాలు ఉన్నాయి కాబట్టి అలాంటి బోగస్ సొసైటీలు వీర్వడకుండా చూడాలి. ఇకపోతే వ్యవసాయం అంతా పశుసంపత్తి మీద ఆధారపడి ఉంది, కొన్నిచోట్ల ట్రాక్టర్స్‌తో చేస్తున్నప్పటికీ వాటి సంఖ్య చాలా తక్కువగానే ఉంది. అందుచేత ఎక్కువ భాగము పశువుల మీదనే ఆధారపడి జరగవలసి ఉంది. కాబట్టి ఈ పశువులను రక్షించుకోవడానికి అవసరమైన వైద్య సదుపాయాలు మాత్రం లేవు. తాలూకాకు ఒక హాస్పటల్ ఉంటే ఉన్నారిపోదు. కి. విలేజి సెంటర్లను పేర్వాటు చేసారు. అవి చాల గ్రామాలకు అందుబాటులో లేవు. కాబట్టి ఫిర్కాకు ఒక పశువైద్యశాలను పేర్వాటు చేయాలి. ఇకపోతే పాడిపరిశ్రమకు గ్రామాలలో

బర్రెలు, గొర్రెలు ముర్రాజాతి బర్రెలు ఆవులు అన్నీ ఇస్తున్నారు గాని అవి చాల తక్కువ సంఖ్యలో నూటికి 20 శాతము జవానికి మాత్రమే అందుతున్నాయిగాని సుమారు నూటికి 80, 40 శాతముగా ఉన్న పేదవాళ్ళకు అందుబాటులో లేవు. ఆ సంఖ్యను ఇంకా ఎక్కువ చేయాలి. ఇప్పుడు హైదరాబాదు విజయవాడలలోనే చదువుకునే పిల్లలకు పాలు సరఫరా చేస్తున్నారు. ఇంతవరకు ప్రాథమిక పాఠశాలలలో ఉన్న పిల్లలకు కూడా పాలపొడి పంపకం చేసే వారు. ఈ మధ్యన తగ్గించారు. అందువల్ల అన్ని చోట్ల ప్రాథమిక పాఠశాలలు ఉన్నచోట్ల పాలపొడిని సరఫరా చేయాలి.

అటవిశాఖలో దుర్వినియోగం చాల విపరీతంగా ఉంది. అడవులను దోపిడి చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. కంట్రాక్టర్లు, ఆఫీసర్లు ఏకము అయి అడవులను రాత్రులకు రాత్రులు నరికించి పంపించేసి లాభాలు పొందుతున్నారు. వాటిని అరికట్టాలి. రిజర్వు అడవులలో కాఫీ, మిరియాలు, ఏలకులు, శ్రీగంధం రబ్బరు చెట్లు మొదలైనవి పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలి. అటవీ ఉత్పత్తులను పెంచాలి. దానితోబాటు ప్రకటించిన అడవులు కూడా ఉన్నాయి. సుమారు 1,82,878 చదరపు కిలోమీటర్ల ప్రకటించబడిన అడవులున్నాయి. చాల భాగము ఎలాంటి చెట్లు లేనటువంటి అడవి ప్రాంతాలు ఉన్నాయి. 64 వ సంవత్సరం నుంచి భూమి లేని రైతులు కబ్జాలు పెట్టుకొని సాగు చేస్తూ ఉన్నారు. వాళ్ల మీద అటవీ అధికారులు చాల దౌర్జన్యాలు చేయడమే కాకుండా కోర్టులలో కేసులు పెట్టి త్రిప్పుతూ ఉన్నారు. వేల రూపాయలు దుబారా చేస్తూ ఉన్నారు. అందువల్ల 64 నుంచి కబ్జా కలిగినటువంటి చెట్టులేని అడవులకు వారికి పట్టాలు ఇచ్చి సాగుకు ఉపయోగ పడాలి. ఇకపోతే మార్కెటింగు సమస్య ఉంది. మనం పండించిన పంటకు గోడౌన్స్ సౌకర్యాలు లేవు. రైతులు పండించిన పంటను తీసుకువెళ్ళి గొడౌన్స్‌లో పెట్టుకొని ధర వచ్చిన నాడు అమ్ముకునే అవకాశం లేకపోతే అప్పటికప్పుడు ఉన్న ధర ప్రకారంగా అమ్ముకోవలసిన దుస్థితి అతనికి ఏర్పడుతూ ఉంది. కాబట్టి గొడౌన్స్ సౌకర్యాలు ఏర్పరిచినట్లయితే ధాన్యము నిలువచేసుకుంటాడు. ఆ ధాన్యము నిలువమీద 50 శాతము అప్పులు కనుక ఇచ్చినట్లయితే ధర సక్రమంగా వచ్చిన నాడు అమ్ముకోడానికి అవకాశం ఉంది. అనావృష్టి సహాయక చర్యలు మా జిల్లాలో డి.పి.ఏ.పి కార్యక్రమం కొనసాగుతూ ఉంది. మా జిల్లాలోనే కాకుండా అనంతపూర్, చిత్తూరు కడప, కర్నూలు, మహబూబ్‌నగర్, అట్లాగే ప్రకాశం జిల్లాలో కనిగిరి మార్కాపురం, గిద్దలూరు వల్లొండ జిల్లా దేవరకొండ తాలూకాలలో ఈ డి.పి.ఏ.పి. కార్యక్రమాలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ నాడు సుమారు నల్గొండ జిల్లాలో 4 లక్షల 90 వేల రూపాయలు ఈ సంవత్సరానికి కేటాయింపు చేశారు. కాని కరువునివారణ కాలాలి అంటే ప్రధానంగా నీటిమట్టి అవసరం. నీటివసతి లేకుండా కరువుని మనం నిర్మూలింపలేము. ఎల్లప్పుడు మెట్ట ప్రాంతాలుగా ఉన్నటువంటి ప్రాంతం కాబట్టి ఈ కష్టము నివారణ కొరకు ఎక్కువ బావులు చేపట్టాలి. కమ్యూనిటీ బావులు అనే పద్ధతిలో 5, 6 గురు కుటుంబాలు కలిసి ఉన్న పొరిబలము ఇతర పేదవారు మొదలైనవారికి ఇస్తున్నారు. అట్లా కాకుండా సన్నకారు రైతులకు ఆర్థికంగా

వెనుకబడిన వారికి ఈ భావులు సహాయం చేసినట్లయితే ఎక్కువగా కరువు నివారణ కావడానికి అవకాశం ఉంటుంది.

అట్లాకే డిండి ప్రాజెక్టుమీద పట్టర్స్‌కు డి.పి.ఎ.పి. నిధుల నుండి ఇవ్వాలని కమిటి నిర్ణయించింది. దాని ప్రకారం నిధులు ఇవ్వాలని కోరుతున్నాను. ఆ కమిటీలో ఆ ప్రాంతపు శాసనసభ్యులకు ప్రాతినిధ్యం లేకపోతే ఆ డబ్బు సద్వినియోగం అవుతున్నదీ, దుర్వినియోగం అవుతున్నదీ తెలుసుకొనే అవకాశం వుండదు కనుక ఆ కమిటీలో ఆ ప్రాంతపు శాసనసభ్యులకు ప్రాతినిధ్యం వుండాలని మనవిచేస్తున్నాను. నాగార్జునసాగర్ రిజర్వాయర్ క్రింద పెదమునగల్లు దగ్గర పిపర్ మెన్ వున్నారు. వారినందరిని కలిపి పిపర్ మెన్ సొసైటీ ఏర్పాటు చేసి వారు పట్టిన చేపలను హైదరాబాదు తీసుకురావడానికి అవసరమైన వ్యాగన్స్ సప్లయి చేయించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. 11-40 a.m.

Sri N. Anantha Reddy (Ibrahimpatnam):—Sir, Supporting the demands of all the departments, I would like to mention few points, Sir.

The agricultural lands in our State, all over the districts are not similar. They are different in climatic conditions, irrigation facilities, availability of ground water, etc. All these parts cannot be treated on par. They cannot also give the similar results in cultivation. Suppose if there is an well irrigated area, then, we can take up the programmes of paddy cultivation and cotton cultivation. In Hyderabad district, Medak district and Nalgonda district, we cannot take up the paddy programme. There, we have to plan for different programmes, which will not only improve the economic conditions of the farmers but also the economic conditions of the State. I suggest in such areas, where there are drought conditions, different programes such as horticulture, seri-culture, poultry, etc. should be taken up on an intensive manner. Each area should be given special treatment and where there is scarcity of underground water, we should concentrate on soil conservation. There is no law in our State where these soil conservations measures could be taken up without the consent of the farmer. In Maharashtra there is such a programme. Here, the farmers of highest slopes should agree to that. This lacuna should removed. As far as Hyderabad district is concerned, as it is, there is no scope for good-irrigation sources and there is also no scope for new sources in future, because of Osmansagar and Himayat sagar reservoirs. Their under-ground water is only the main source for the farmers. So, underground water survey should be taken up on an intensive scale. Where there is ground water, let us develop those areas. We should come up with definite schemes. Government should provide some incentives to cultivators by providing loan facilities, subsidy to small farmers with holdings of 5 to 10 acres of land, etc.

As far as the Forest Department is concerned, there is ruthless felling of tress. There are vigilent bodies, flying squads working in the State. But they are not doing enough work. If there is any honest officer, he is being harrased. I can give some examples. Before planting of new trees, this illicit felling of trees in the forest areas should be dealt with ruthlessly. While planting new trees, one thing should be kept in mind. Teak forest would be useful for our kitchen consumption. Plants such as Sapota, Jamun, Regi, etc. should be planted, so that we can get economic returns too. Let the private forests also be encouraged if any private farmers wanted to improve, let there be incentives given. We should also provide technical know how to the farmers and even other incentives such as some titles which are given in Agriculture like Krishi Pandit and Udyan Pandit, should be given to these farmers.

Regarding Animal husbandry, I would remind that late Mr. Venkatrama Reddy has done so much good work and systemacised the entire department. According to the reorganised scheme, while one doctor is available for 10,000 human beings in our State; one doctor is available 5,000 animals in our State. This the good work that our late Minister has done, But this is not enough. In regard to medicines that are supplied to Veterinary dispensaries, we have to increase the budgetary provision. The prices have shot up in regard to medicines, We should have a very good factory in private sector on the lines of I D P L

Regarding slaughter houses, there are lot of mal-practices going on. We should have a vigilent body which should go round to check up these things and rectify the defects.

In regard to Co-operation, Sir. There is one good institution in Hyderabad by name "HACCA". It was doing wonderful work. But some weaknesses have crept in. After some time, it is under liquidation now. A Liquidator has been appointed now. Liquidarion is not the proper remedy for a good institution. It should be revived. Agricultural commodities, agricultural implements were supplied to the farmers at reasonable rates through HACCA. So, the revival of HACCA is quite essential.

With these few words, I conclude, Sir.

11-50 a.m. (శ్రీ కె. రాజమల్లు:— అధ్యక్షా, ఇందాక శ్రీ రాములుగారు అడిగిన ప్రశ్నకు సమాధానము చెబుతాను.

I agree with Mr. A. Sriramulu for the statement which he had made. It was correct and regarding the other things, I am going to collect the information.

Sri C.V.K. Rao :—Let him explain if he agrees.

Sri A. Sriramulu :—This relates to one gentleman who is working as Registrar, Ayurveda Board. The Minister in his reply said that gentleman is not working there. I took an affirmative stand and I am happy that the Minister has confirmed that he is still there

Chairman :—I am not permitting for any discussion on this. Let us not encroach upon the time of this Demand.

Sri A. Sriramulu :—This was an answer to my question and the Hon. Minister undertook to check up the information and provided the information. You should permit me to put a supplementary.

Chairman :—It is neither question hour nor any such thing. If you don't agree with the information, you have many other steps to have the matter again rectified and corrected. I am not permitted.

Sri A. Sriramulu :—You are curtailing my freedom to put another question. I am glad that the Minister has checked up and he has given a correct information. When he has given correct information, automatically a supplementary would be there by me. You are curtailing my freedom to put a supplementary.

Chairman :—You can discuss with the Minister. Since he wanted to give the information in his own, I have permitted him but not for asking questions. You can discuss the matter with him.

శ్రీ వై. సత్యనారాయణ (కామారెడ్డి):—అధ్యక్షా, ఈనాడు ప్రవేశ పెట్టిన కోఆపరేషను, అగ్రికల్చర్, ఎనిమల్ హస్బండ్రీ, డేరీ డెవలప్‌మెంట్, ఫిషరీస్, ఫారెస్ట్ డిమాండులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలతుకున్నాను. 1976-77 లో ఫిషరీస్ బడ్జెట్ చాలా తక్కువ వున్నందువల్ల డెవలప్‌మెంటు కార్యక్రమాలు చాలా ఆగిపోయినవి. టెక్నికల్ డైరెక్టర్‌ను వేసిన తరువాత కొన్ని సీడ్ ఫార్మ్స్ కన్‌స్ట్రక్ట్ చేయడానికి ప్రొవిజన్ చూపించారు. కొత్త సీడ్ ఫార్మ్స్ కన్‌స్ట్రక్టు చేయడానికి బడ్జెట్‌లో చూపించారు. 6 లక్షలు ప్రొవైడ్ చేశారు, అది రెండు మూడు జిల్లాలకు తప్ప యితర జిల్లాలకు సరిపోదు, యిక యిన్‌లాండ్ ఫిషరీస్ విషయములో చెప్పాలంటే, చేప విత్తనం ఎంతైతే అవసరం వుందో మనవద్ద అంత ప్రొడక్షన్ లేదు. కలకత్తా నుండి యితర ప్రాంతాలనుండి దిగుమతి చేసుకునే అవసరం పట్టింది, కాబట్టి అగ్రికల్చరల్ ప్రొడక్షన్‌కు ప్రాముఖ్యత యిచ్చిన మాదిరిగానే మత్స్య అభివృద్ధి విషయములో తగిన శ్రద్ధ తీసుకొని ఎక్కువ విత్తన కేంద్రాలను అభివృద్ధి చేయాలి. అందుకు బ్యాంకుల ద్వారా లోన్స్ తీసుకొని ప్రతి జిల్లాలో పెద్దపెద్ద రిజర్వాయర్స్ కట్టించి సీడ్స్ ఫార్మ్స్ ద్వారా ఎక్కువ ఉత్పత్తి చేయించాలని కోరుతున్నాను. పోతే చాలా ఏండ్ల నుండి యీ డిపార్టుమెంటులో యిన్‌స్పెక్టర్ పోస్టులు ఖాళీగా వున్నవి. ఫిలప్ చేయడం లేదు, దానివల్ల జిల్లాలలో, తాలూకాలలో చేపట్టిన అభివృద్ధి కార్య-

క్రమాలు ఫిషరీస్ డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకు నెరవేర్చలేకపోతు న్నారు, తొందరగా ఫిలప్ చేయడమో లేకపోతే అసిస్టెంటు యిన స్పెక్టర్‌కు ప్రమోషన్ను యిచ్చే కార్యక్రమమో చేపట్టాలని కోరుతున్నాను. ఈ బడ్జెటులో 80 లక్షలు చూపించారు. 15 పర్సెంటు షెడ్యూల్డు కాస్ట్ వెల్ఫేర్‌కు అని పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య పారిశ్రామికులను షెడ్యూల్డు కాస్టుగా, షెడ్యూల్డు ట్రైబ్స్‌గా గుర్తించి సెంట్రల్ గవర్నమెంటుకు కొన్ని తీర్మానాలు చేసి పంపించడం జరిగింది. ఇంతవరకు కాలేదు. అందుకని ఈ జాతి వెల్ఫేర్ ఫండ్‌గానే ట్రీట్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మెకానైజ్డ్ బోట్సుకు సంబంధించి మత్స్య పారిశ్రామికులకు ట్రైనింగ్ యిస్తున్నారు. కాని గత సెల క్షన్స్‌లో పది పర్సెంటు రిజర్వేషన్ అని షెడ్యూల్డు కాస్టుకు పెట్టారు. ప్రొఫే షన్ కాని హరిజనులను తెచ్చి పది పర్సెంటు రిజర్వేషను పెడితే మత్స్య పారిశ్రా మికులకు అన్యాయం జరిగిందని ఆందోళన జరుగుతున్నది. హంగర్ స్ట్రయిక్స్‌కు నోటీసులు యిచ్చారు. మత్స్య పారిశ్రామికుల ప్రొఫెషన్ కాని వారికి చెరువులు కుంటలు యిస్తున్నారు. అది అన్యాయం. కాబట్టి దానిని తొలగించాలని కోరుతున్నాను. మన ప్రభుత్వ బడ్జెట్ చాలా తక్కువ వుంది, ఎఫ్.సి., డి.సి., నుండి కోట్ల రూపాయల సహాయం ఆంధ్రప్రదేశ్‌కు చేస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఆ వచ్చే డబ్బును మార్జిన్ మనీగా తొందరగా రిలీజ్ చేయాలి. బడ్జె టులో 7 లక్షల ప్రొవిజన్ పెట్టారు. రెండు కోట్ల రూపాయల స్కీమ్ను సెంట్రల్ గవర్నమెంటుకు పంపించడము జరిగింది, ఒకేసారి రెండు కోట్లు శాంక్షన్ అయితే దాని గురించి ఆలోచన చేసి తొందరగా రిలీజ్ చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో రెండు కోఆపరేటివ్ సొసైటీస్ వున్నవి. ఆంధ్ర ఫిషర్‌మెన్ సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ. తెలంగాణ ఫిషర్‌మెన్ సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ అని. సమైక్య రాష్ట్రములో వున్నాము, వాండ్లూం పీవర్సు సొసైటీలను అన్నిం టిని కలిపి ఒకటే ఎఫెక్సు జాడి చేశారు. మార్క్‌ఫెడు వుంది, ఫిషరీస్‌కు సంబం ధించి కూడా ఆ రెంటిని ఎమాల్గమేట్ చేసి ఒకే పెద్ద యినిస్టిట్యూట్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. నా వరియాలో కామారెడ్డిలో ఒక ట్యాంకు వుంది. దాదాపు 25 సంవత్సరాల నుండి డిపార్టుమెంటు కంట్రోలులో పెట్టుకుంది, కామారెడ్డి ప్రొపర్‌లో దాదాపు నాలుగైదు వందల మత్స్యపారిశ్రామిక కుటుం బాలు వున్నాయి, వారికి ఎటువంటి జీవనాధారము లేదు. వేరే చెరువులు కుంటలు లేవు, మంత్రిగారికి రిప్రజంటేషను యివ్వడం జరిగింది. ఆ చెరువు నుండి యింత పిత్తనం కావాలనే డిమాండు పెట్టి ఆ టాంకును సొసైటీకి యివ్వాలని మంత్రిగా రిని కోరుతున్నాను. ఎస్.సి.డి.సి. లోన్సు యిచ్చేప్పుడు లాంగ్ లీజ్ బేసిస్‌లో చెరు వులు కుంటలు ఫిషర్ మెన్‌కు 10.15 సంవత్సరాల లీజుకు యివ్వాలనే డిమాండు వుంది, స్టేటు గవర్నమెంటు గుర్తించింది. కాని యింతవరకు చేయలేదు, ఒకటి జాలై నుండి లీజింగు పద్ధతి వచ్చింది, పది సంవత్సరాలకు లీజు యివ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. కోస్టల్ వరియాలో వున్న మత్స్య పారిశామికులు, వారు పట్టే చేపలను మార్కెటుకు తీసుకురావాలంటే రోడ్ కమ్యూనికేషను లేదు,

ల లక్షలు పెట్టారు, నెల్లూరు నుండి శ్రీకాకుళంవరకు కోస్టల్ ఏరియాలో చాలా మంది ఫిషర్ మెన్ వున్నారు. ప్రాంతాలకు రావాలంటే ఎటువంటి సౌకర్యాలు లేవు, మధ్యదళారీలు పోయి చాలా తక్కువ ధరకు చేపలను కొనుక్కొని పోతున్నారు, కమ్యూనికేషన్స్ కొరకు వచ్చే బడ్జెటులో అయినా ఎక్కువ కేటాయింపులు చేసి వారి ఆ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నాను. జిల్లా పరిషత్ బడ్జెటులో 10%, 15% మత్స్య పారిశ్రామికుల వెల్ ఫేర్ కు పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. మాదన్నర మార్కెట్లలో ఇల్లీగల్ కలెక్షన్ను 1968 నుంచి చేస్తున్నారు, ఇప్పుడు తీసుకువచ్చే బిల్లు 1977 నుంచి అమలులోకి వస్తుంది. అలా కాకుండా 1968 నుంచి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో తీసుకొని రావాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ :—అధ్యక్షా, నేడు ప్రవేశపెట్టిన అగ్రికల్చర్ డిమాండును, ఫారెస్టు అండ్ వాక్ష్ణ డిమాండును, కోఆపరేషన్ డిమాండును, యానిమల్ హజ్బెండరీ డిమాండును డెయిరీ డెవలప్ మెంటు డిమాండును, ఫిషరీస్ అండ్ పోర్టు డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మొదట ఫారెస్టు డిపార్టుమెంటుకు సంబంధించిన కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తాను. మన ఆంధ్రరాష్ట్రంలో ఫారెస్టు ప్రొడ్యూస్ రెండు రకాలుగా ఉన్నది. 1. మేజర్ ఫారెస్టు ప్రొడ్యూస్, 2. మైనర్ ఫారెస్టు ప్రొడ్యూస్. మేజర్ ఫారెస్టు ప్రొడ్యూస్ను-టీక్, తదితర కాస్ట్లీ మెటీరియల్స్ను డిపార్టుమెంటుద్వారా చేయాలని ఆల్ ఇండియా పాలసీగా నిర్ణయం చేయడం జరిగింది. ఫారెస్టు డిపార్టుమెంటు ఈ కార్యక్రమాన్ని చేబట్టింది. అన్ని రేంజీలలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దాని మంచి డిపార్టుమెంటుకు చాలా లాభాలు వస్తున్నాయి. మైనరు ఫారెస్టు ప్రొడ్యూస్ విషయంలో నేను ఒక విషయం మనవి చేయాలి. లోకల్ గా ఉన్నవారు వీటిమీద అధారపడి ఉంటారు. వారుసొసైటీలను ఏర్పాటు చేసుకున్నారు. వాటిని వారు కలెక్టుచేసి అమ్ముకొనడంవల్ల వారికి కొంత ఆదాయం వస్తుంది. వారు ఫారెస్టు మైనరు ప్రొడ్యూస్ తీసుకొనడానికి డిపార్టుమెంటు సహకారం చేయాలి. డిపార్టుమెంటు ఆ సొసైటీలకు ఇవ్వడం జరుగుతున్నది. కొన్ని సందర్భాలలో కొన్ని ఇబ్బందులు ఉన్నా కొద్దిగా ప్రోత్సాహం ఉంటున్నది. ఎక్కువగా ప్రోత్సాహం లేదు. ఫిషరిస్ లో టూవర్సుకు 8 సంవత్సరాల యావరేజిపైన లీజుకు ఇస్తున్నారు. కాని ఫారెస్టు డిపార్టుమెంటులో ఆ విధంగా లేదు, వాటి మార్కెట్ వాల్యూ చూసి వారికి ఇవ్వడం జరుగుతున్నది. అది సరైన పద్ధతి కాదు. మనం కోఆపరేటివ్ సొసైటీలను ప్రోత్సహించాలి. దానికి ఒక పాలసీ నిర్ణయం చేయడం మంచిది, కనుక ఫారెస్టు డిపార్టుమెంటు 8 సంవత్సరాల యావరేజిపైన మైనరు ఫారెస్టు ప్రొడ్యూస్ విషయంలో ఒక నిర్ణయం చేయాలని మనవిచేస్తున్నాను. ఇక్కడ ఆక్షనులో పెట్టిన తరువాత ఎక్కువ పాడినపాటలో 10% తగ్గించి సొసైటీకి ఇవ్వాలంటే లోకల్ వారు ఎక్కువగాపాడి ఈ సొసైటీలకు కాకుండా చేస్తున్నారు. ఈ మైనరు ఫారెస్టు ప్రొడ్యూస్లో మనకు ఎక్కువ ఆదాయం వచ్చే వస్తువులు కొన్ని ఉన్నాయి. వాటికోసం ఇతర రాష్ట్రాలనుంచి కొంతమంది వచ్చి మిడిల్ మాన్ గా ఉండి ఎక్కువ లాభం పొందుతున్నారు. అందుచేత మన గవర్న 12-00 noon

మెంటులో లోకల్‌గా ఉన్నవారిని ప్రోత్సహించాలి. ఇతర రాష్ట్రాలనుంచి వచ్చేవారు లక్షల లక్షలు కలెక్టు చేసుకునేదానికి అవకాశం ఇవ్వకూడదు, డిపార్టు మెంటు అయినా చేయాలి లేకపోతే లోకల్‌గా ఉన్నవారికి అయినా ఇవ్వాలి. ఇతర రాష్ట్రాలనుంచి ఎవరూ రాకుండా రెస్ట్రిక్షన్సు అయినా పెట్టాలి. బాంబే నుంచి వచ్చి ఈ సొసైటీలకు కాకుండా ఆ సరుకు అంతా వారే తీసుకొనడానికి ప్రయత్నంచేసి పీరికి ధారకకుండా చేస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. టింబరు మర్చంట్సుద్వారా ప్రభుత్వానికి కొన్ని రిబేటులను ఇవ్వడం జరిగింది. ఏదైతే సరుకు ఫారెస్టునుంచి కౌన్సుకు వస్తుందో అది ఫారెస్టు పర్మిటుద్వారా వస్తున్నది. అచ్చటనుంచి సరుకు వేరే ప్రాంతాలకు వెళ్ళేప్పుడు ఇన్‌వాయిసెస్ ఇస్తారు. అక్కడ కూడా పర్మిట్సు ఫారెస్టు డిపార్టుమెంటు ఇన్స్పెక్ట్ చేయాలని ఉంది. ఫారెస్టునుంచి కౌన్సుకు వచ్చిన తరువాత వాటిని ఇన్‌స్పిస్టు చేయడం లేక పోతే—400 రూపాయల సరుకు ఉంటే 2, 3 వేల రూపాయలు జరిమానా వేస్తున్నారు. ఈ విషయాలమీద రిబేటును ఇచ్చి సంవత్సరం అయినా ఎటువంటి చర్య దానిమీద తీసుకోలేదు. అట్లాగే ఉంది. ఇటువంటి ఇబ్బందులు వస్తున్నాయి. ఇక్కడున్నవారికే కాకుండా ట్రాన్స్‌పోర్టు ఆఫ్ టింబరులో కూడా ఇబ్బందులు ఉంటాయి దానితో సేల్సుటాక్సు మొదలైనవి కూడా ఎఫెక్టు అవుతాయి కనుక అవి ఎగ్జంప్టు చేసి స్మగ్లింగు కాకుండా చూడాలని కోరుతున్నాను. వారు ఇబ్బందులకు గురికాకుండా, కష్టమర్సుకు ఇబ్బంది లేకుండా ఉండే విధానం ప్రభుత్వం అవలంభించాలి. ఇదివరకు ఉన్న ఫారెస్టు రెగ్యులేషన్ ప్రకారం కొన్ని చెట్లను గ్రామాలలో ఉండే బీదవారు, వ్యవసాయదార్లు ఎవరైనా కర్ర కొట్టుకొని తీసుకొని వచ్చుటకు అవకాశం ఉండేది. ఇప్పుడు ఒక కొమ్మ అయినా కొట్టుకొని తీసుకొని రావడానికి అవకాశం లేదు. ఈ విధంగా గ్రామస్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇదివరకు రూల్సులో కొన్ని అయిటమ్సును ఎగ్జంప్టు చేసారు. ఈ మధ్య అమెండుమెంటిచేసి వాటిని తీసి వేసారు. ఇదివరకు కొన్ని పనికిరావటువంటి చెట్లను కొట్టుకొనుటకు ఎగ్జంప్టు చేయడం జరిగింది. ఆ చెట్లను మళ్ళీ ఎగ్జంప్షను క్లాజులోకి తీసుకొని రావాలని మనవిచేస్తున్నాము. దీనిగురించి చాలా కంప్లయింట్సు వస్తున్నాయి. తరువాత ఫిషరీసుకు సంబంధించి రెండు, మూడు విషయాలు చెబుతాను. కోపరేటివ్ సొసైటీస్‌కు ఫిషరీస్ డిపార్టుమెంటు ద్వారా చాలా ప్రోత్సాహం
12-10 p-m. జరుగుతున్నది. ఇదివరకు రిజిస్టరు అయివున్న కొన్ని సొసైటీలు ఎక్కువ పరియా 20, 30 మైళ్ళ దూరం పెట్టుకొని పని చేస్తున్నాయి. అంతకుముందు ఎక్కువ సొసైటీలు లేవు కనుక. ఇప్పుడు అక్కడ ఉన్న వాళ్ళలో చైతన్యం కలిగి మమ్మల్ని కూడా సొసైటీలో మెంబర్సుగా చేర్చుకోమంటే చేర్చుకోడం లేదు. ఒక మొవాపలీగా ఆ సొసైటీవాళ్ళు తయారై రానివ్వడం లేదు. కనుక అక్కడ ఈతగాడాలు ఫస్తున్నాయి. ఈ రూల్సు ప్రకారం 8 కి. మీ. ల పరియా ప్రయిమరీ కోపరేటివ్ ఫిషరీస్ సొసైటీస్‌కు ఉండాలని కోరుతున్నాము. వేరే సొసైటీస్ పెట్టుకోవాలనుకున్నప్పుడు 5 కి.మీ. పరియా ఫిక్సుచేసి వాళ్ళకు

ఉంటుంది. అట్లా లేకపోడంవల్ల అక్కడ తగాదాలు, ఒకరికొకరు కొట్టుకోడం, పోలీసు కేసులు రావడం జరుగుతున్నది ఈ రూల్సు ఎమెండు చేయాలని కోరుతున్నాను. సొసైటీవాళ్ళు డిపార్టుమెంటు రూల్సు సరిగా పాటించడం లేదు. ప్రతీది కోర్టుకు తీసుకువెళ్ళడానికి ప్రయత్నం చేస్తున్నారు. కోర్టునుంచి ప్రొటక్షన్ తెచ్చుకొని వ్యవహారాలు చేసుకుంటున్నారు. అట్లా డిపార్టుమెంటుకు వ్యతిరేకంగా ప్రవర్తించే సొసైటీసును రద్దుచేసి వేరే సొసైటీస్ పెట్టాలని కోరుతున్నాను. ఫిష్పింగు వృత్తిగాగల వారందరి సంక్షేమం కోసం ఈ డిపార్టుమెంటు పని చేయవలసివుంది. వారిలో ఎన్నో వర్గాల వారు ఉన్నారు. బెస్తవారు, ముదిరాజులు అని ఇలా ఈ వృత్తికి సంబంధించిన వారు అనేక మంది ఉన్నారు. ప్రత్యేకంగా ఒక వర్గానికే ఈ సొసైటీస్ రిజిస్టరు చేయడం, వాళ్ళనే అన్ని విధాలా ప్రోత్సహించడం, వేరే వర్గాలకు వాళ్ళు ఫిషర్‌మెన్ అయినా కూడా వాళ్ళకు సభ్యత్వం ఇవ్వకపోవడం జరుగుతున్నది. కనుక వృత్తిరీత్యా ఫిషర్‌మెన్ అయిన వారందరికీ అన్ని విధాలా సౌకర్యాలు ఇచ్చే ప్రయత్నం చేయాలి, నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. ఫిషర్‌మెన్ కార్పొరేషన్‌కు సంబంధించిన వాటిని ఎస్టిమేట్సు కమిటీసభ్యుడిగా నేను ఆ ఏరియాస్‌లో స్టడీ చేశాను. మేనేజింగు డైరక్టరు గారు ఫారిన్ వెళ్ళారు, ఫ్రాన్సులో ఒక ప్రయివేటు సంస్థనుంచి 100 టన్నులకు కాంట్రాక్టు తీసుకున్నారు. 10 పౌండ్సు పర్ కే.జి. చొప్పున తీసుకున్నారు కాని మార్కెటు వేల్యూ 11 పౌండ్సు పర్ కె. జి. ఉన్నది. ఈ విధంగా వచ్చే ఆదాయంలో 100 టన్నులకు నష్టం చాలా అవుతుంది. దీనిని పరిశీలించాలని కోరుతున్నాను. దీనిలో చాలా కాంటర్‌వర్సీ వస్తున్నది. భారత ప్రభుత్వం కూడా ఈ విషయమై సంజాయిషీ అడిగినట్లు తెలిసింది. కనుక ఈ విషయం పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, వ్యవసాయ మంత్రిగారు స్వయంగా వెళ్ళి మాట్లాడితే అరచేతిలో స్వర్గం చూపిస్తారు. ఎన్నో సంగతులు చెబితే ఏమీ చేయలేదు. ఎగ్రికల్చర్ సబ్ అసిస్టెంట్సు, ఫీల్డు అసిస్టెంట్సు ఈక్వేషన్ విషయం పోయినసారి డిమాండ్సులో చెప్పాను. ఇంతవరకూ ఏమీ చేయలేదు. దాని మీద డిపార్టుమెంటు అంతా కూడా ఒప్పుకొన్నారు. ఇంతవరకూ ఏమీ జరగలేదు. ప్రభుత్వం ఒక తాత్కాలిక నిర్ణయానికి వచ్చింది. సంవత్సరానికి 22 పోస్టులు ఈక్వేటు చేయాలనే నిర్ణయానికి వచ్చింది. ఈ నిర్ణయానికి 1972 లో వచ్చినా ఇంతవరకూ అమలు జరగలేదు. ఎందువల్ల అమలు జరగడం లేదో చెప్పాలి. సబ్ అసిస్టెంట్సు నుంచి అసిస్టెంటు ఎగ్రికల్చర్ ఆఫీసర్సుకు ప్రమోషన్సు విషయంలో ప్రపోజల్సు డైరక్టరేటు నుంచి ప్రభుత్వానికి 72 లో పంపించారు. అది 77 వరకూ ప్రభుత్వం దగ్గిర ఉంది. సెక్రటరీగారు మొన్న 26—5—77 న After 5 years, the Secretary was kind enough to send the proposal to the General Administration Department. మంత్రిగారికి పోయినసారి చెప్పినప్పుడు రూల్సు మార్చవలసి ఉంది. అవి మార్చినాక ప్రమోషన్సు ఇస్తామని చెప్పారు. 72 లో డైరక్టరునుంచి వస్తే 77 లో సెక్రటరీగారు జి.ఎ.డి కి పంపించారు. అంటే 5 సంవత్సరాల తరువాత అన్న మాట. మంత్రిగారు మొన్ననే కదా మేలో పంపించింది. మేము చూస్తాము అంటారు. అంటే 78 మేలో

80 మేకో దొరుకుతుందన్న మాట ప్రమోషన్సు. కనుక వారికి వెంటనే ప్రమోషన్సు వచ్చేట్లుగా చేయాలని కోరుతున్నాను. అనంతపురంలో లక్షలతో కూడిన స్కాండల్ జరగడం దానిమీద చాలామంది ఆఫీసర్లన్ను సస్పెండు చేయడం జరిగింది. ఆ సస్పెండు చేసిన ఆఫీసర్ల సస్పెన్షన్ పిరియడ్ దేనిక్రింద ట్రీట్ చేస్తారో తెలియదు. వాళ్ళ సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయలేదు. లక్షలు లక్షలు తిన్న పెద్ద పెద్ద ఆఫీసర్లు తప్పించుకొని పారిపోతే ఇంకా మిగిలిన ఫీల్డు అసిస్టెంట్సు మొదలైన వాళ్ళను దిక్కులేని పక్షుల్లాగా జిల్లా, జిల్లాలకు ట్రాన్సఫర్స్ చేస్తూ మొన్ననే రిప్రజంటేషన్ పెట్టుకుంటే డిసైడ్ చేశారు. వాళ్ళ విషయం కూడా
12-20 p.m. దయతో సర్వీసెస్ రిగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా నేను డెయిరీ డెవలప్‌మెంటు గురించి మాట్లాడతానని మనవి చేశాను. ఈ డెయిరీ డెవలప్‌మెంటును మంత్రి రాజారాంగారు తీసుకున్నప్పుడు నేను చాలా సంతోషించాను. ఈ డెయిరీ డెవలప్‌మెంటు ఆయన చేతిలో బాగుపడుతుందనే ఆశ నాకు కలిగింది. ఇదివరకు 2, 3 మంత్రులు మారారు. ఇప్పుడు రాజారాం గారు బాగుచేస్తారనే ఆశ నాకుంది. ఇది వేరే ఉద్దేశంతో చెప్పడంలేదు. ఈ డెయిరీ డెవలప్‌మెంటు సంస్థ ఒక చిన్న సామ్రాజ్యము. ఇందులో ఉన్నటువంటివారు చక్రవర్తులు, సామంతులు, చిన్నచిన్న రాజులు తప్ప ఇందులో ఎవరూ చిన్నవారు లేరు. డెయిరీ పివలప్‌మెంటులో ఇంతవరకు 7 కోట్లు నష్టము వచ్చింది. అందులో మొన్న కొత్త రఘురామయ్యగారి బంధువు కొత్త మాధవరావుగారు చేరిన తరువాత 4 కోట్లు నష్టము వచ్చిందని మాకు అనఫిషియల్‌గా తెలిసిన వార్త. మొత్తము 7 కోట్ల నష్టముతో యీ సంస్థ రన్నవుతోంది. ఈ 7 కోట్లు నష్టము అన్నప్పుడు ఇది ఎక్కడో ఒకచోట మనకు కనిపించాలి. కాని యిది ప్రజాహిత సంస్థ, ప్రజలకు సౌకర్యాలను కల్పించడము అంటే అది ఏమీ లేదు. ఇప్పుడు మనకు పాలు తక్కువ ధరకు దొరకడం లేదు. పోనీ అష్టకష్టాలు పడుతున్న మిల్క్ ప్రొడ్యూసర్స్‌కు ధర గిట్టుబాటుగా ఉంటోందా అంటే అదీ లేదు. వారు పాలు డెయిరీ డెవలప్‌మెంటువారికి పోయకుండా ప్రవేటులుకో పోసుకుంటే వీరిచ్చే రేటుకంటె రెండింతలు ఎక్కువగా వస్తుంది. మాకు గిట్టుబాటుధర ఇమ్మని వారు ఏజిటేటు చేస్తున్నారు. పాలు ఎక్కువధరకు అమ్ముతున్నారని ప్రజలు హెటిరేట్ చేస్తున్నారు, మరి యీ 7 కోట్లు ఎక్కడికి పోయాయి అంటే అవి దుర్వినియోగము అయ్యాయని నేను మనవి చేస్తున్నాను. మీకు చిన్న ఉదాహరణ చెబుతాను. బెజవాడలో డెయిరీ డెవలప్‌మెంటు పాల ప్రాజక్టును ఫ్యాక్టరీలో రెండు లక్షల ఎనభయి లీటర్ల పాలు గడ్డకట్టుకుపోయాయి. అలాగే చిత్తూరులో 80 వేల లీటర్ల పాలు గడ్డకట్టుకుపోయాయి. ఇక ఇటువంటి యీ డెయిరీ డెవలప్‌మెంటు ప్రారంభించాక ఎన్నో లక్షల లీటర్ల పాలు చెడిపోవడమో, గడ్డకట్టుకు పోవడమో జరుగుతోంది. ఇది ఎందుకు జరుగుతోందంటే దీనికి సరయిన సిస్టము అంటూ ఒకటి లేదు. సిస్టమ్ ఆఫ్ ఆపరేషన్ సరిగా జరగడంలేదు. ఇది మొదటి నుంచి కాకాని వెంకటరత్నంగారి దయతో ప్రారంభించినప్పటినుంచి ప్రారంభమైంది యీ మహమ్మారి జబ్బు. ఇందులో అందరినీ వెటరినరీ డిపార్టుమెంటునుంచి తెచ్చి ఫీడ్ చేశారు. ఇందులో పెత్తనమంతా వెటరినరీ డిపార్టుమెంటువారిదే. ఫ్యాక్టరీ రన్ చేస్తున్నదికూడా వారే. అక్కడ ఎక్సయల్‌గా రన్ చేయవలసినది.

సెక్రీషియన్స్, దానికి సంబంధించిన ఇంజనీరింగువారు. అలా కాకుండా ఆయనకు ఇష్టము వచ్చిన వారందరిని తీసుకొన్ని ఇందులో గుప్పించారు. ఇప్పుడు ఫ్యాక్టరీ రన్ చేస్తున్నది వెటరినరీ డిపార్టుమెంటుకు సంబంధించినవారు. ఈ మధ్య విజయవాడలో బాటిలింగ్ ప్లాంటు చెడిపోతే దానిని బాగుచేయడానికి చాలా టయిము పట్టింది. ఈ లోపల అక్కడ వర్కింతా కుంటుపడుతూ వచ్చింది. ఇటువంటివి జరుగుతున్నాయి కాబట్టి వీటిని సరిచేయమని నేను ప్రార్థిస్తున్నాను. ఇంతే కాకుండా ఫ్యాక్టరీ వర్కు చేయడానికి సంబంధించినవారిని, వెటరినరీ డిపార్టుమెంటువారిని రెండు సెపరేట్ కేడర్స్‌గా విభజించమని కోరుతున్నాను. ఇంక దీని వ్యవస్థ చూసినట్లయితే ఇది రిపేరు కంపార్టుమెంటుగా వుంది. ఇందులో లోపల అంతఃపురములో ఏమి జరుగుతోందో బైటవారికి తెలియదు. అక్కడ వారికి యిష్టము వచ్చినపుడు వారికి అనుకూలంగా రూల్సు ఫ్రేము చేస్తూ ఉంటారు. ఖర్చుకూడా వారికిష్టం వచ్చినట్లు చేస్తారు. ఉదాహరణకు ఒకటి చెపుతున్నాను. విజయవాడలో ఫ్యాక్టరీలో ఇంజనీరింగు డిపార్టుమెంటునుంచి వచ్చినవారు జనరల్ మేనేజరుగా ఉండడానికి వీలు లేదన్నారు. రూలుకూడా పాస్ చేసారు. కొందరు ఇంజనీరింగు డిపార్టుమెంటువారు డెప్యుటేషనుమీద వచ్చారు. కాని సంగము జాగర్లమూడి ఫ్యాక్టరీలో ఇంజనీరింగుకు సంబంధించినవారు జనరల్ మేనేజరుగా ఉండవచ్చు. వారికి ఇష్టము వచ్చినవారిని ఉంచాలి అన్నప్పుడు యీ రూల్సు ఫ్రేము చేస్తూ ఉంటారు, ఇది ఏదో కొంతమంది ఉద్యోగస్థులను దృష్టిలోపెట్టుకొని వీరు రూల్సు మారుస్తూవుంటారు. దీనిని చెక్ చేయవలసిన అవసరం ఉందని నేను మనవిచేస్తాను. ఇదివరకు సూర్యనారాయణగారనే ఐ.ఏ.ఎస్, ఆఫీసరు ఉండేవారు. ఆయన దీనిని బాగుచేయడానికి ప్రయత్నిస్తే వారు మనకు పనికిరారని ఆయనను ఈ సిస్టమునుంచి బయటకు తీసేసారు. ఇప్పుడు ఇందులోకి కొంతమంది వచ్చారు. మనం బాగుచేసే వారిని తీసుకోవాలి. ఇంకా ఇక్కడ ఉన్న కొన్ని లోపాలను మనవి చేస్తున్నాను. మొన్న నల్గొండ ఫీడ్ మిక్సింగు ప్లాంటులో ఫైర్ ఏక్సిడెంటు అయినట్లు పేపర్లో వచ్చింది. కొన్ని లక్షల నష్టము జరిగిందన్నారు. ఇది ఎందుకు జరగవలసివచ్చింది? దీనివెనుక చాలా కుంభకోణం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇక్కడ ఉన్నటువంటిఆయన అనాధరైజుడుగా స్టాక్సు తీసుకొనిరావడం అది ఒకచోట పెట్టడం జరిగింది. ఎక్కడయినా పార్టు సర్యూట్టు అయితే వైరు మొదటినుంచి తగలబడిపోతుంది. కాని ఇక్కడ స్టాక్సు మధ్యలోవచ్చి వైను ఏక్సిడెంటు జరిగింది. మంత్రిగారిని యీ విషయంలో విచారణ జరిపించమని కోరుతున్నాను. ఇంకా పెద్ద కుంభకోణం పామర్రులో పెద్ద మిస్‌అప్రొప్రియేషన్ జరిగింది. దానిమీద ఎంక్వయిరీ జరుగుతూ వుంటే అసలు మొత్తము రికార్డునంతటినీ తగలబెట్టేశారు. దానికోసము విజయవాడనుంచి ఒక జీపులో దీనికి సంబంధించినటువంటి ఆఫీసర్లు అక్కడికి వెళ్ళి రికార్డ్సు తీసుకొని తగలబెట్టినట్లుగా ఆధారాలు ఉన్నాయి. అది విచారించమనండి. అందులో విజయవాడ ప్లాంటులో వర్కు చేస్తున్న పూర్ణచంద్రరావుగారు పామర్రులో వర్కు చేస్తున్నప్పుడు ఈ మిసప్రొప్రియేషను జరిగింది. ఇది ఎవరిని కష్టపెట్టడానికి చెప్పడం లేదు. ఇటువంటి వాటిని నిర్మూలన చేయవలసిన అవసరం ఉన్నదని చెపుతున్నాను. నిర్మూలన చేయకపోతే సంస్థ బాగుపడదని నేను మనవి చేస్తున్నాను. ఈ కరప్షను అనేది ఒకచోట కాదు. పైన జనరల్

మేనేజర్ నుంచి క్రింద పాలు పంపించేవారి వరకు ఉంది. ఇది అంతా ఒక ఆర్గనైజుడు రాకెట్. క్రింద షేటు కరెంటు చూసే మిల్క్ కలక్టరు దగ్గరనుంచి పైన జనరల్ మేనేజర్ వరకు రోజుకు 1, 2 వేలు ఒక వాటాగా అక్కడికి పోతుంది. ఇది మీరు రుజువు చేయగలరా అంటే బాధ్యత గవర్నమెంటు మీద ఉందని మనవి చేస్తున్నాను. సాక్ష్యాలు వసూలు చేయగలరా అంటే అది కూడా గవర్నమెంటు చేయాలని మనవి చేస్తున్నాను. నేను ముందే చెప్పినట్లుగా మంత్రి రాజారాం గారి మీద బాగు చేస్తారనే నమ్మకం ఉంది.

ఇంక కోపరేషను గురించి నేను ఒక్క విషయం మనవి చేస్తాను. ఇందులో రైతుల బాకీల వసూలుకు సంబంధించిన కోర్టు ప్రొసీడింగ్సు చాలా దారుణంగా ఉన్నాయి. వీరికి వేరే సిస్టము ఉంది. కోర్టు వేరే అవసరం లేదు. వారే కోర్టు, వారే విచారణ చేయవచ్చు. ఎవరైనా తప్పులు చేసినా వారినే వేసి విచారణ చేయిస్తారు. ఈ సిస్టములో కొంత మార్పు తీసుకురావాలని చెపుతున్నాను. ఇంక మిసప్రొప్రియేషను కేసులు ఏళ్ళ తరబడి పెండింగులోనే ఉంటున్నాయి. అవి డిస్పోజు కావు. ఈ సిస్టమును కొంత స్ట్రీములైను చేయవలసిన అవసరం ఉంది. ఈ కేసులను విచారించడానికి సెపరేట్ ఆఫీసరలను వేయాలని చెబుతున్నాను. డివిజినల్ రిజిస్ట్రారు ఆయన మీద ఎలిగేషన్సు ఆయనే విచారిస్తారు. ఇలా కాకుండా వేరే వారిని నియమించితే న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదృష్టవసాత్తు ఈ కోపరేషను సుబ్బారావుగారి చేతిలో ఉంది కాబట్టి సరిపోయింది. పొరపాటున ఇంకో మినిష్టరు గారికి వెళ్లినట్లయితే ఈపాటికి కుళ్ళిపోయి ఉండేదని నేను మనవి చేస్తున్నాను. సుబ్బారావుగారు తమ శక్తి కొలది చేస్తున్నారన్నది స్వానుభవము మీద తెలిసినదే. ఇంక ఈ కోపరేటివ్ స్టోర్సులలో లక్షల కొలది డబ్బు దుర్వినియోగం అవుతోంది. వీటి మీద విచారణ ప్రారంభిస్తే అది మన లెజిస్లేచర్ సెరమ్ పూర్తి అయి మరల కొత్త లెజిస్లేచర్ వచ్చినా పూర్తి కాదని మనవి చేస్తున్నాను. కాబట్టి విచారణ మిషనరీని స్ట్రీము లైను చేసి తొందరగా విచారణలు పూర్తి చేసే పద్ధతి కనిపెట్టాలని మనవి చేస్తున్నాను.

కుమారి యం. కమలమ్మ (నక్కికల్):— అధ్యక్షా, ఫిషరీస్, కోపరేషను. అగ్రికల్చర్, ఫారెస్టు డిపార్టుమెంటుల డిమాండ్లను బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. మొదటగా రైతుకు ఒక పాసు బుక్ కావాలి. ఈ విషయం 5 సంవత్సరాలనుంచి చెపుతున్నాను. కాని పాస్ బుక్ ఇవ్వలేదు. ఇప్పుడు రైతుకు పాసు బుక్ ఉంటే అతను ఎంత అప్పు తీసుకున్నాడు, ఎంత చెల్లించాడు, భూమి ఎంత కొన్నాడు, ఎవరి దగ్గర కొన్నాడు అందులో వివరంగా వస్తాయి. ఇప్పుడు సొసైటీలు కొన్ని దొంగ లెక్కలు ప్రాసి క్లోజు చేస్తున్నారు. కావాలంటే చందంవల్లి అనే గ్రామములో ఇన్వెస్టిగేషను చేశారు. అలాగే పాలెం గ్రామములో ఒక సొసైటీ ప్రెసిడెంటు తన భూములను అమ్ముకున్నాడు. అంతకుముందు ఆ భూముల మీద డబ్బు తీసుకొని తరువాత అమ్మాడు. కొన్నవారి దగ్గర డబ్బు తీసుకొన్నాడు. ఆయన తరువాత చనిపోయాడు. ఇప్పుడు ఆయన భార్య ఉంది. ఈ భూమి మీద తీసుకొన్న

వారి దగ్గరనుంచి రికవరీ చేయడానికి వచ్చారు. కొన్న వారిని కట్టమన్నారు. ఇది అంతా పాసు బుక్ లేకపోవడం వల్ల వచ్చింది. పాసు బుక్ అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను.

అట్లానే సొసైటీస్ గురించి మరొకటి చెప్పవలసి వుంది. నాగార్జునసాగర్ 12-30 p.m.
నుంచి తరువాత నిడమనూరు అనే గ్రామంలో యీ ఆఫీసర్సు—బాంక్ ఆఫీసర్సు, సొసైటీస్‌లో వుండే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ యీ యిద్దరూ, కలిసి, తరువాత అఫిషియల్స్, నానఫిషియల్స్ మెంబర్సు కలిసి యీ విధంగా చేస్తున్నారు. మొన్ననే మిర్యాలగూడలో 45 వేల రు. లు తిన్నట్లుగా తేలినది. ఆఫీసర్‌కు చెబితే చూద్దాం అన్నారు. పి. ఎ. టు కలెక్టర్ (కో ఆపరేషన్) నల్గొండకు చెప్పడం జరిగింది. వారు చూద్దాం అన్నారు. అట్లాగే స్టేట్ లెవెల్‌కు కూడా తీసుకువచ్చి చెప్పాము. కాబట్టి, యీ కో ఆపరేషన్‌కు సంబంధించి చాలా యింటరెస్టు చూపించాలి. దీనిలో మిడిల్‌మన్‌కు వుపయోగం కలుగుతున్నది తప్ప యీ కో ఆపరేషన్ వలన వారికి ప్రయోజనం జరుగుతున్నది తప్ప చిన్న రైతులకు, సన్నకారు రైతులకు, ఎవరికయితే మనం దీనిని వుద్దేశించామో వారికి జరగడం లేదని మనవి జేస్తున్నాను. ఒక వ్యవసాయదారుడు, అతనికి 20 ఎకరాలు వుంటే దానిని నాలుగు భాగాలు చేసి, సన్నకారు, చిన్న రైతుల లోన్ తీసుకుంటున్నాడు. అది తెలియడం లేదు, అందుచేత, పాస్ బుక్స్ అవసరమని నేను మరొకసారి మనవి జేస్తున్నాను. తరువాత వయోబుల్ సొసైటీస్ చేశారు. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు అందజేస్తున్నాను.

తరువాత. సూపర్ బజార్స్ వున్నాయి, వీటిలో చాలా లాసెస్ వస్తున్నాయి. ఇట్లా గాకుండా, ఇంకొక మార్గం వున్నదేమో ఆలోచించాలి. ఈ విధంగా గాకుండా ఇండివిడ్యువల్‌గా వీరయినా సహాయం చేస్తే బాగుంటుందేమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాము. అన్ని కో ఆపరేటివ్స్‌లోను, సూపర్ బజార్స్‌లోను లాసెస్ వస్తున్నాయి.

ఇంక ఫిషరీస్ గురించి, నేను కాకినాడ వెళ్ళాను. అక్కడ చాలా డబ్బు యిచ్చారు. ప్రత్యేకంగా ఫిషర్‌మన్‌కు సంబంధించి కో ఆపరేటివ్ వుంది. అక్కడ మెకనైజ్డ్ బోట్సు వున్నాయి. ట్రాలర్స్ వున్నాయి. కాని యివన్నీ ఎవరి చేతుల్లో వున్నాయి? మిడిల్‌మన్ చేతుల్లో వున్నాయి. మనం యిదంతా ఎవరికొరకు చేస్తున్నాం? ఎకనమిక్‌గా వారిని డెవలప్ చెయ్యాలని ఆశిస్తున్నాం. కాని, యివన్నీ మిడిల్‌మన్‌కు చేతుల్లోకి పోతున్నాయి. 40 లక్షల ట్రాలర్, 20 లక్షల ట్రాలర్ వుంది, అవి మిడిల్‌మన్ చేతిలో పెడితే దానిలో కూడా ఒక రకమైన బిజినెస్ జరుగుతున్నది.

తోటి సభ్యులొకరు మెన్షన్ చేశారు. ఈ ఫిషర్‌మన్, ఫార్వర్డ్ క్లాసెస్ వారికి సంబంధించి మేము స్కూల్సు పెడుతున్నాం, భోజనం పెడుతున్నాం, ఎన్నో సౌకర్యాలు కలగజేస్తున్నాం అంటున్నారు; వాటిని డెవలప్ చెయ్యడానికి స్వయంగా వారికే యిస్తే వారికి అప్పగిస్తే, తిరిగి మిడిల్‌మన్ వుండవలసిన అవసరంగాని, వారు ప్రభుత్వాన్ని అభ్యర్థించవలసిన అవసరంగాని వుండదు. ఎకనమిక్‌గా వారిని అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు

ఇది మిడిల్‌మన్‌కు పోకుండా చేయాలి. అట్లాగే మేము విశాఖపట్నంకు కూడా పోయి చూశాము. అక్కడ వేరే ఒక ఫ్యాక్టరీ చూశాము, అది యూనియన్ కార్యాయిడ్. మనది కూడా ఒకటి వుంది, గవర్నమెంటుది. యూనియన్ కార్బాయిడ్ వారు బాగా చేస్తున్నారు. గవర్నమెంటు కూడా ఖర్చుపెడుతున్నది డబ్బు, ఎంతో చేస్తున్నది, కాని అది ఎక్కువగా మిడిల్‌మన్‌కు పోతున్నది. మనం సదుద్దేశంతో యిదంతా చేస్తున్నప్పుడు, అది వారికి పూర్తిగా అందడానికిగాను తగు చర్యలు తీసుకోవలసి వుంది. ఆ విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను.

12-40 p.m. అగ్రికల్చర్ విషయం వచ్చినప్పుడు-దేవరకొండలో 40 లక్షలు యిచ్చారు. ఈ 40 లక్షలతో ఎన్ని వెల్స్ త్రవ్వగలరు? 150 అడుగుల లోతుకు వెడితేతప్ప మా వద్ద నీళ్లు రావు. వ్యవసాయానికి నీళ్ళు ఎంతో అవసరం. నీళ్ళు లేకపోతే ఎట్లా వ్యవసాయం చేస్తారు? ప్రతి సారీ, ప్రతి డిమాండు సందర్భంలోను, రైతు గురించి, అగ్రికల్చర్ గురించి ప్రస్తావన వచ్చినప్పుడల్లా యీ విషయం నేను చెబుతున్నాను. మాకు ఒక వాక్కు కూడా వుంది. అదేమంటే-శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీళ్లు నల్గొండ జిల్లాకు యివ్వాలి. ఆప్పుడే నల్గొండ జిల్లా సస్యశ్యామలం అవుతుంది. నేను ప్రతిసారీ యీ విషయం చెబుతున్నాను. కాని, దీనిని గురించి ఆలోచించడం లేదు. అన్ని జిల్లాలకు కోటి రు. లకు పైగా యిచ్చారు. నల్గొండకు మాత్రం 40 లక్షలు యిచ్చారు. దీనితో ఎన్ని బావులు త్రవ్వగలరు? పది బావులు త్రవ్వితే యిది అయిపోతుంది. అట్లాగాక, యీ రోజు ట్రిబ్యునల్‌లో ఏదయితే వుందో అది మాకు యివ్వాలని, త్వరగా యీ శ్రీశైలం నీళ్ళు నల్గొండకు వచ్చేట్లుగా చూడాలని, అందుకు తగు చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

